# న్యూజెర్సీ లో

# తెలుగు కళా సమితి - ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా )

# దిగ్విజయంగా నిర్వహించిన సంగీత 'రాగావధానం'

అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం ఎడిసన్ నగరం లో న్యూజెర్సీ తెలుగు కళా సమితి మరియు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా ) సంయుక్తంగా 2022 సెప్టెంబర్ 17 వ తేదీన విలక్షణమైన, వినూత్నమైన ప్రత్యేక సంగీత 'రాగావధానం' కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. గాన విద్యా ప్రవీణ, గురు శ్రీ గరికిపాటి వెంకట ప్రభాకర్ అవధానిగా.. ఈ సంగీత ప్రధానమైన కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు. తెలుగు భాషకే తలమానికమై, సాహిత్యపరంగా ఎంతో ప్రాచుర్యం పొందిన 'అష్టావధానం' మాదిరిగానే.. ఈ 'రాగావధానాన్ని' కూడా కేవలం సంగీత పరమైన వివిధ అంశాలతో నిర్వహించడం విశేషం. న్యూజెర్సీ రాష్ట్రం లో ప్రప్రథమం గా జరిగిన ఈ కార్యక్రమానికి 350కు పైగా సంగీత రసజ్ఞులు సుమారు మూడున్నర గంటలపాటు సంగీత ఆసక్తితో, ఉత్సాహంగా కదలకుండా కూర్చుని సభని జయప్రదం చేశారు.

కార్యక్రమంలో ముందుగా కార్యదర్శి శ్రీ రవి కృష్ణ అన్నదానం మరియు కల్చరల్ కార్యదర్శి శ్రీమతి బిందు యలమంచిలి గార్లు ఈ సదస్సు కు విచ్చేసిన వారిని సాదరంగా ఆహ్వానించారు. తరువాత గురు శ్రీ గరికిపాటి వెంకట ప్రభాకర్ గారి వద్ద సంగీత శిక్షణ పొందిన శిష్య బృందం నిహాల్ సాయి కనిశెట్టి,ఉల్లాస్ కావూరి,అనుష్క బంజా,ఆరుషి సాయి వీణ,వందిత పి. గబ్బిట, కళ్యాణి దేశపాండే,రమా ప్రభల,రవి కామరాసు,డాక్టర్ పద్మశ్రీ వేలూరి,నీలవేణి కందుకూరి,డా. లక్ష్మి కిషోర్ రెండు పాటలు శ్రావ్యంగా ఆలపించి సంగీత ప్రియులను అలరించారు.

తానా కమ్యూనిటీ కార్యదర్శి శ్రీ రాజా కసుకుర్తి గారు, అవధాని గురు శ్రీ గరికిపాటి వెంకట ప్రభాకర్ గారికి స్వాగతం పలికి, వారిని రాగావధానం కార్యక్రమాన్ని ప్రారంభించమని కోరారు. ఈ రాగావధాన కార్యక్రమానికి సమన్వయకర్తగా Dr.మధు దొలపల్లి గారు వ్యవహరించగా, శ్రీమతి శారదా ఖండవల్లి గారు , శ్రీ వేణు ఓరుగంటి గారు , Dr. భాస్కర్ కొంపెల్ల గారు, శ్రీమతి అరుణ గరిమెళ్ళ గారు , శ్రీమతి రేఖా బ్రహ్మసముద్రం గారు , శ్రీమతి జయ చిక్కా గారు , శ్రీమతి దీప్తి దేశిరాజ గారు పృచ్ఛకులుగా వ్యవహరించి శాస్త్రీయ సంగీతపు పట్టుగొమ్మలైన కర్నాటక, హిందుస్తానీ రాగాలను పైన తెలిపిన అంశాలలో పొందుపరిచి, అర్ధవంతమైన, నిగూఢమైన, గమ్మత్తైన ప్రశ్నలుగా సంధించారు. వీటికి గురు ప్రభాకర్ తన అసామాన్యమైన సంగీత జ్ఞానంతో, ధారణా ప్రతిభతో, సమయస్ఫూర్తితో, వివరణ పూర్వకముగా సమస్యలను శ్రావ్యముగా పాడి, పూరించి, అందరి మన్ననలనూ పొందారు. రెండు ఆవృతాలలో జరిగిన ఈ కార్యక్రమంలో త్యాగరాజ, రామదాసు, అన్నమయ్య సంకీర్తనాలతో పాటు సినిమా పాటలు, జానపదాలు, లలిత సంగీతం, దేశభక్తి గీతాలు, పద్యాలు మొదలైన వైవిధ్య భరితమైన అంశాలలో పాటలను ఎంచుకుని, పృచ్ఛకులు వేరువేరు రాగ తాళాలలో ప్రశ్నలు కురిపించారు.

ఈ రాగావధాన కార్యక్రమంలో ఈ ప్రక్రియలను సమర్ధవంతంగా ప్రదర్శించారు .

1) రాగ మార్పు - శాస్త్రీయ సంగీతం & సినిమా సంగీతం (శ్రీమతి శారదా ఖండవిల్లి గారు)

2) రాగ మార్పు - రాగమాలిక - సినిమా సంగీతం (శ్రీమతి దీప్తి దేశిరాజు గారు)
3) భావ మార్పు - సినిమా సంగీతం (శ్రీ మధు దౌలపల్లి గారు)
4) గతి బేధం - సినిమా సంగీతం (శ్రీమతి రేఖా బ్రహ్మసముద్రం గారు)
5) గతి బేధం - సినిమా జానపదం (శ్రీమతి జయా చిక్కా గారు)
6) స్వరాక్షరం - పద్యము, శ్లోకము (శ్రీ భాస్కర్ కొంపెల్ల గారు)
7) నిషిద్ధ స్వరం - జానపద సంగీతం (శ్రీమతి దీప్తి దేశిరాజు గారు)
8)రస మార్పు - శాస్త్రీయ సంగీతం (శ్రీమతి అరుణా గలిమెళ్ళ గారు)
9) రస మార్పు - లలిత సంగీతం (శ్రీమతి రేఖా బ్రహ్మసముద్రం గారు)
10) అప్రస్తుత ప్రసంగం (శ్రీ వేణు ఓరుగంటి గారు)

అమెరికా లో తెలుగు భాష, సాహిత్యం, సంప్రదాయ కళలను ప్రోత్సహించటానికే ఇటువంటి కార్యక్రమాలను చేస్తూనే ఉంటామని తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ మధు రాచకుళ్ళ తెలియ చేసారు. ఈ సందర్భంగా తెలుగు కళా సమితి - ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా ) వారు శ్రీ గరికిపాటి వెంకట ప్రభాకర్ గారికి స్వర శుభకర అనే బిరుదు ప్రదానం చేసారు. తెలుగు కళా సమితి కార్యవర్గం తో పాటు ఈ కార్యక్రమంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా ) ప్రతినిధులు శ్రీమతి లక్ష్మి దేవినేని గారు, శ్రీ రాజా కసుకుర్తి గారు, శ్రీ రవి పొట్లూరి గారు, శ్రీ శ్రీనివాస్ ఓరుగంటి గారు, శ్రీ శ్రీనాథ్ కోనంకి చౌదరి గారు, శ్రీమతి శివాని తానా గారు ఉత్సాహంగా పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు కళా సమితి వ్యవస్థాపక సభ్యులైన శ్రీ పోలేపల్లి శంకరరావు గారిని, శ్రీ మూర్తి భావరాజు గారిని మరియు శ్రీ దాము గేదెల గారిని గౌరవ అతిథులుగా ఆహ్వానించి తెలుగు కళా సమితి కార్యవర్గం ఘనంగా సత్కరించింది.

ఉపాధ్యక్షురాలు శ్రీమతి అనూరాధ దాసరి మరియు యువజన కార్యదర్శి శ్రీమతి సుధా దేవులపల్లి స్పాన్సర్లు వ్యవహారాలను పర్యవేక్షించారు. కార్యదర్శి శ్రీ రవి కృష్ణ అన్నదానం మరియు కల్చరల్ కార్యదర్శి శ్రీమతి బిందు యలమంచిలి కార్యక్రమ నిర్వహణ వ్యవహారాలను పర్యవేక్షించారు. కోశాధికారి శ్రీ శ్రీనివాస్ చెరువు ఆడియో, బ్యానర్స్ మరియు కావలసిన వస్తువుల కొనుగోలు వ్యవహారాలను పర్యవేక్షించారు. మెంబర్ షిప్ కార్యదర్శి శ్రీమతి జ్యోతి కామరసు గారు మీడియా వ్యవహారాలను పర్యవేక్షించారు. కమ్యూనిటీ కార్యదర్శి వెంకట సత్య తాతా మరియు ఇటి కార్యదర్శి శ్రీ నాగ మహేందర్ వెలిశాల మొత్తం భోజన ఏర్పాట్లు మరియు వాలంటీర్లు విషయాలను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమానికి వివిధ తెలుగు సంఘాల ప్రతినిధులు శ్రీ శ్రీనివాస్ గనగోని(TTA), శ్రీ రఘు శంకరమంచి(Sai Datta Peetham), ), శ్రీ మురళి మేడిచర్ల (NATS), శ్రీమతి ఉషా చింతా(NATA), శ్రీ సంతోష్ రెడ్డి కోరం (ATA), శ్రీ విలాస్ జంబుల(ATAశ్రీ రాజ్ చిలుముల (ATA), శ్రీ మధు అన్నా (GSKI), శ్రీ ప్రసాద్ కునిశెట్టి (TPF), శ్రీమతి లక్ష్మి & ప్రవీణ్ గూడూరు దంపతులు (SPBMI), శ్రీ శరత్ వేట, మహేష్ నాగళ్ళ (మనబడి), శ్రీమతి మంజ భార్గవ& మోహన్ దంపతులు(NJTA), శ్రీ కృష్ణ కొత్త(TPF), శ్రీమతి స్వాతి & శ్రీ అట్లూరి దంపతులు (కళా వేదిక), శ్రీ నరసింహ పెరుక(TTA), శ్రీ నరేందర్ యారవ (TTA), శ్రీ విజయ భాస్కర్(TTA), శ్రీ కిరణ్ చాగర్లమూడి(TPF), శ్రీ

కొడవటిగంటి శ్రీనాథ శర్మ,శ్రీ కొడవటిగంటి మహాదేవ శర్మ(Sanskrit Brothers), శ్రీ విజ్ఞాన్ కుమార్ (తెలుగు జ్యోతి సంపాదకులు) తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి ఆర్థిక సహాయం చేసిన స్పాన్సర్లు కు, న్యూయార్క్ లైఫ్, శ్రీ రవి కృష్ణ అన్నదానం గారికి, శ్రీమతి సుధా దేవులపల్లి, శ్రీమతి శోభా & అశోక్ ఎర్రమిల్లి దంపతులు, శ్రీమతి Dr. పద్మరేఖ & సోమా రావు దంపతులు, శ్రీమతి దివ్య & నిఖిల్ దేవులపల్లి దంపతులు, శ్రీ సత్యనారాయణ మూర్తి తమ్మినీడి గారికి, శ్రీ సంతోష్ రెడ్డి కోరం (ATA), శ్రీమతి ప్రతిభ ఇసుకపల్లి గారికి, తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని చిత్రీకరించిన మీడియా ప్రతినిధులు శ్రీమతి స్వాతి నల్లూరి గారికి, శ్రీమతి రాగిణి గారికి, శ్రీ శరత్ పసుమర్తి గారికి, శ్రీ విలాస్ జంబుల గారికి , శ్రీ సింహ గారికి, శ్రీ కృష్ణ గారికి, శ్రీ సుందర్ గారికి తెలుగు కళా సమితి కార్యవర్గం కృతజ్ఞతలు తెలియచేశారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కష్ట పడిన వాలంటీర్స్, శ్రీమతి లక్ష్మి పాత్రుని, శ్రీ మధు గోపిరెడ్డి , శ్రీమతి ధనలక్ష్మి రాచకుళ్ళ, శ్రీమతి బసవలక్ష్మి & ప్రభాకర్ కాటేపల్లి దంపతులు, శ్రీ సీతారాం సుంకు ,శ్రీమతి శ్రీవిద్య మానికొండ , హర్ష గొల్ల , శ్రీమతి నందిని, శ్రీమతి సుచిత్ర, శ్రీమతి ప్రతిభ ఇసుకపల్లి, శ్రీ కళ్యాణ్ కుమార్ దేశపాండే, శ్రీ అన్నాజీ వడ్లమాని, శ్రీ మధుకర్ రెడ్డి తదితరులకు తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేశారు. తెలుగు కళా సమితి లో చాల సంవత్సరాలుగా వాలంటీర్స్ పని చేస్తున్న శ్రీమతి నాగమణి & వెంకట్ గ్రంథి దంపతులకు, శ్రీమతి శ్రీవిద్య మానికొండ గారికి, శ్రీ నరసింహ పెరుక గారికి, శ్రీ రవి నారవ గారికి తెలుగు కళా సమితి కార్యవర్గం ధన్యవాదాలు తెలియచేస్తూ ప్రత్యేక పురస్కారం అందచేశారు. ఈ సదస్సు ముగిసిన తరువాత తెలుగు కళా సమితి కార్యవర్గం వారు స్వయంగా ఇంట్లో తాము వండిన వంటకాలతో అందరకు ఆహార ఏర్పాట్లు చేసారు.




తెలుగు కళా సమితి
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA
Telugu Association of North America


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North









